# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 30, మే 2023 | 8 పేజీలు


## రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

**- జిల్లా కలెక్టర్ రాహుల్**



2 లో..

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:* పండుగ వాతావరణంలో వైభవో పేతంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# నిషేధం విధించినా అమలు కాని.. ఆంక్షలు



వివరాలు 2 లో..

**ప్లాస్టిక్ నిషేధం ఏదీ..!**

**అమలు కానీ ప్రభుత్వ ఆదేశాలు**

**పట్టించుకోని అధికారులు**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:* జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం అమలుకు నోచుకోని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగంపై నిషేదం విధించినా ఆ ఆంక్షలు మాత్రం జిల్లాలో ఎక్కడ అమలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధాన్ని విధించినా ఇంకా బహిరంగ మార్కెట్‌లో పాస్టిక్ సంచులు, గ్లాసులు ఇతర ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దీని వల్ల ప్రాణాలకే అనర్ధం కలిగే అవకాశాలున్నా కూడా స్థానిక అధికారులు ఏమాత్రం దృష్టి పెట్టకపోవడమే దీనికి కారణమని అనిపిస్తోంది. జిల్లా కేంద్రంతో పాటు తలమడుగు మండలంలోని ప్రతి కిరణా షాపులు దగ్గర్నుంచి మాంసం షాప్ వరకు ప్లాస్టిక్ వాడకాలు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో అధికారులు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ప్లాస్టిక్ నిషేదంపై ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీని వల్ల కలిగే ఇబ్బందుల గురించి అవగాహన కల్పించకపోవడం వల్లే ఇంకా జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో ప్లాస్టిక్‌లు ఇలా పెద్ద మొత్తంలో వాడు తున్నారని అని పిస్తోంది.



వివరాలు 2 లో..

# రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా.... నిర్వహించాలి

**ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి**




*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్నిశాఖల అధికారులతో జూన్ 2వ తేదీన నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ, దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ జూన్ 2వ తేదీన నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంతో పాటు 22వ తేదీ వరకు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలను అన్ని జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. 21 రోజుల పాటు కొనసాగే దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ ఆదేశాలు, కార్యాచరణ ప్రకారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు , జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, ఎస్పి సురేష్ కుమార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

2 లో..

# జూన్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రిచే ఘనంగా సమీకృత కలెక్టరేట్ ప్రారంభం



*నస్పూర్, ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల(కలెక్టరేట్) భవనాన్ని జూన్ 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్‌తో కలిసి సందర్శించి కలెక్టరేట్ భవనంలో జిల్లా శాఖల కార్యాలయాలు, భవన ప్రాంగణం, గార్డెనింగ్ తదితర పనులను పరిశీలించారు.



**ప్రభుత్వ విప్ చెన్నూర్ శాసన సభ్యులు బాల్క సుమన్**

# తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్నిశాఖల అధికారులతో జూన్ 2వ తేదీన నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ, దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ జూన్ 2వ తేదీన నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంతో పాటు 22వ తేదీ వరకు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలను అన్ని జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. 21 రోజుల పాటు కొనసాగే దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ ఆదేశాలు, కార్యాచరణ ప్రకారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు , జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, ఎస్పి సురేష్‌కుమార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో




పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమరవీరులకు నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జిల్లా అభివీద్ధిపై ముఖ్య అతిథిచే ఉపన్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖల స్టాళ్ల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొరకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతీ కార్యాలయం వద్ద ఫెక్సీలు ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. జూన్ 3వ తేదీన జిల్లాలోని 70 రైతు వేదికల వద్ద రైతులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుభీమా, తదితర పథకాలను వివరిస్తూ రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియజేయడం జరుగు తుందని, అనంతరం ప్రతీ రైతు వేదిక వద్ద దాదాపు 1 వేయి మందికి పైగా రైతులకు భోజనం ఏర్పాటు చేస్తామని , ప్రతీ రైతు వేదికకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 21 రోజుల పాటు ప్రభుత్వం రూపొం దించిన కార్యాచరణ ప్రకారం ప్రభుత్వ శాఖలతో కార్యక్రమాలు నిర్వహించి , శాసన సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్, మండల పరిషత్ ప్రతి నిధులు, జడ్పిటిసిలు, మున్సిపల్ కమీ షనర్లు, వార్డు కౌన్సి లర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లను సమ న్వయం చేసుకొని దశాబ్ది ఉత్సవాలు విజయ వంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. గడిచిన 9 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిపై ప్రతీ గ్రామంలో ప్రచారం చేసే విధంగా చర్యలు తీసు కుంటామని, ప్రజలందరికి ప్రభుత్వ సంక్షమ్ర పథ కాలపై వివరించడం జరుగు తుందని, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనార్టీల సంక్షేమం, దళిత బంధు పథకాలపై విస్తృత ప్రచారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జూన్ 2వ తేదీ నుండి 22వ తేది వరకు జరిగే దశాబ్ది ఉత్స వాలలో ప్రతీ శాఖ కార్యక్రమాలు అందరి సహ కారంతో చేసే దిశగా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేదం విధించినా అమలుకాని ఆంక్షలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం అమలుకు నోచుకోని పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగంపై నిషేదం విధించినా ఆ ఆంక్షలు మాత్రం జిల్లాలో ఎక్కడ అమలు కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధాన్ని విధించినా ఇంకా బహిరంగ మార్కెట్‌లో పాస్టిక్ సంచులు, గ్లాసులు ఇతర ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దీని వల్ల ప్రాణాలకే అనర్థం కలిగే అవకాశాలున్నా కూడా స్థానిక అధికారులు ఏమాత్రం దృష్టి పెట్టకపోవడమే దీనికి కారణమని అనిపిస్తోంది. జిల్లా కేంద్రంతో పాటు తలమడుగు మండలంలోని ప్రతి కిరణా షాపులు దగ్గర్నుంచి మాంసం షాప్ వరకు ప్లాస్టిక్ వాడకాలు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో అధికారులు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ప్లాస్టిక్ నిషేదంపై ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీని వల్ల కలిగే ఇబ్బందుల గురించి అవగాహన కల్పించకపోవడం వల్లే ఇంకా జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో ప్లాస్టిక్‌లు ఇలా పెద్ద మొత్తంలో వాడుతున్నారని అనిపిస్తోంది. కూరగాయల షాపు వాళ్లు కిరాణా షాపుల్లో, మాంసం షాపుల్లో మార్కెట్‌లో వ్యాపారులు ఎక్కువగా ప్లాస్టిక్ కవర్లపైనే ఆధారపడుతున్నారు. అంతేకాదు ప్రజలు కూడా 80శాతం శాతం మంది ప్లాస్టిక్ కవర్లపై మొగ్గు చూపుతున్నారు. కేవలం 20శాతం మంది మాత్రమే వాళ్ల ఇంటి దగ్గర్లో నుంచి వస్త్ర సంచులను కవర్లను తీసుకెళ్తున్నారు. ఇప్పుడున్న ప్రజలకు అర్థం కాకపోవచ్చు. కానీ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు పర్యావరణానికి కాదు ప్రాణాలకు సైతం ముప్పు కలుగుతుంది. గతంలో ఒక చినుకు పడితే ఎంతో దూరంలో పరిమళించిన మట్టి సువాసనాలను మనం పీల్చే ఉంటాం. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వాడకంతో చిన్న గ్రామం నుంచి పట్టుకొని దేశం మొత్తం కూడా ప్లాస్టిక్ నిండిపోయి వర్షపు చినుకు కాదు వర్షాలు పడ్డా కూడా పరిమళమైన మట్టి సువాసనను భూమిని కప్పేశాన ప్లాస్టిక్ నిలువరిస్తున్నాయి. అలాంటి దరనిపై దెబ్బతిన్న పర్యావరణ విధ్వంసం రాబోయే తరాలకు వల జీవులకు అడుగడుగునా అడ్డంకంగా మారే అవకాశాలు ఉన్నాయి. మనుషులకే కాదు జంతు సంపద అంతరించిపోయే అవకాశాలు కూడా ఉన్నాయి. పరిసరాలను ప్రకృతిలను దెబ్బతిస్తోంది. ఒక్కసారి వాడి పారేసి ప్లాస్టిక్‌ను నిషేదించండి రేపటి తరాన్ని కాపాడుకోండి ప్లాస్టిక్ భూతానికి చిక్కుబడే అవకాశాలు దగ్గర్లో ఉన్నాయి. ప్లాస్టిక్‌ని ఆపండి. ఇప్పటికే తెలిసి తెలియకుండా ప్లాస్టిక్ కవర్లను మనం వాడుతున్నాం. పెద్దలు ఒక్కసారి ఆలోచించి మీ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే ఈ ప్లాస్టిక్‌ని వాడకండి పిల్లల్ని ఎంత జాగ్రత్తగా చూసుకుంటూ వాళ్ల కోసం ఎంతో కష్టపడుతున్నారు. వాళ్ల ప్రాణాలను ముప్పు పెట్టి ఈ ప్లాస్టిక్ కవర్లను ఇక వీడండి ఒక ఒక వస్త్రా లాంటి కవర్లను తయారు చేసుకొని కూరగాయలు కిరాణా సామాన్లు ఇతర సామాన్లు తీసుకు రావచ్చు. ఒక్కసారి ఆలోచించండి అధికారులు వీటిపై అవగాహన కల్పిస్తూ ఉంటే బాగుంటుంది. అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా పట్టించుకోకపోతే ఇక ప్రజలను ఎవరూ కాపాడుతారు. ప్లాస్టిక్ కవర్లతో వినాశనం కాకముందే అందరూ ప్లాస్టిక్ నిషేధం చేయండి.

# జూన్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రిచే ఘనంగా సమీకృత కలెక్టరేట్ ప్రారంభం

నస్పూర్, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల(కలెక్టరేట్) భవనాన్ని జూన్ 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనాన్ని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్‌తో కలిసి సందర్శించి కలెక్టరేట్ భవనంలో జిల్లా శాఖల కార్యాలయాలు, భవన ప్రాంగణం, గార్డెనింగ్ తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చెన్నూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ జూన్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుచే సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట అందించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన సమీకృత జిల్లా కలెక్టరేట్ ద్వారా ప్రజలకు సేవలు సులభతరం, వేగవంతం అవుతాయని తెలిపారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి 1 వేయి 658 కోట్ల రూపాయలతో చెన్నూర్ నియోజకవర్గంలోని దాదాపు 1లక్ష ఎకరాలకు సాగునీరు అందించే చెన్నూర్ ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేస్తారని, మందమర్రి మండలంలోని సుమారు 500 కోట్ల రూపాయలతో ఏరానపటు చేయనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని, మంచిర్యాల-అంతర్గాం మధ్య గోదావరి నదిపై 164 కోట్ల రూపాయలతో నిర్మించే వంతెన పనులతో పాటు వైద్య కళాశాల, ఆసుపత్రి పనులకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం 1లక్ష పై చిలుకు మందితో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభకు హాజరై 2వ విడుత గొర్రెల పంపిణీ, కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సమాయం, ఇండ్ల పట్టాల పంపిణీ పథకాలను ప్రకటించనున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9సం॥లు పూర్తి చేసుకొని 10వసం॥లోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ప్రజలందరు సమిష్టిగా కలిసి వచ్చి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను
# ఘనంగా నిర్వహిస్తాం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




**మొదటి పేజి తరువాయి :** పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర దశాబ్ది వేడుకలలో జరిగిన అభివృద్ధి, ప్రగతిని చాటేలా ఘనంగా నిర్వహించాలని సూచించారు. రైతు దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ నిర్వహణపై అధికారులు ప్రణాళికలు తయారు చేసుకో వాలన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతు వేదికలలో వేడుకలు జరగాలని, ప్రభుత్వం రైతులకు కల్పించిన సౌకర్యాలు, అందించిన సహా యంపై తెలియజేయాలని, భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల, నియోజక వర్గం, జిల్లా స్థాయిలో జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ఎన్ నటరాజ్, జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, శిక్షణ సహాయ కలెక్టర్లు శ్రీజ, వికాస్ మహతో, ఆర్‌డీఓలు రాథోడ్ రమేశ్, కె. సురేష్ పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా మంత్రి అల్లోల పనులను పర్యవేక్షణ

## - ఉన్నతాధికారులతో కలిసి నూతన సమీకృత కలెక్టరేట్‌లో కలియతిరిగిన మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో సోమవారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, రేఖానాయక్, ఆర్‌అండ్‌బి శాఖ ఈఎన్సీ గణపతిరెడ్డిలతో కలిసి సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయ భవనాన్ని పరిశీలించారు. సీఎం పర్యటన సమయానికి కలెక్టరేట్ భవనాన్ని పూర్తి హంగులతో అలంకరించాలని సూచించారు. జూన్ 2లోగా అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# దశాబ్ది వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించాలి

**- ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి**






*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర ఆవతరణ శతాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఉన్నతస్థాయి అధికారులు, కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ జూన్ 2 నుంచి 22వ తేది రాష్ట్ర దశాబ్ది వేడుకల్లో మన ప్రగతి చాలేటా ఘనంగా నిర్వహించాలన్నారు. రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ద చూపిస్తూ ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికలో వేడుకలు జరగాలని, ప్రతీ గ్రామం నుంచి రైతులను డప్పులతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలకు తీసుకుని రావాలని అక్కడ ప్రభుత్వం ప్రతీ రైతుకు కల్పించిన సౌకర్యాలు, అందించిన సహాయంపై తెలియజేయాలని, భోజన ఏర్పాట్లు ఉండాలని అన్నారు. జూన్ 8న ఊరూరా చెరువువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పెద్ద చెరువు వద్ద బతుకమ్మ బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్టమైసమ్మ పూజ, భోజనాలు పకడ్బందీగా చేయాలని తెలిపారు. విద్యుత్ రంగంలో గత పరిస్థితి, నేడు సాధించిన ప్రగతి తెలియజేస్తూ నాడు నేడు ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలని పోలీసుల ఆధ్వర్యంలో సురాక్ష దివస్, తెలంగాణ రన్ నిర్వహించాలని అన్నారు. పారిశ్రామిక ప్రగతి, సాగునీటి రంగంలో సాధించిన విజయాలను తెలియజేయాలన్నారు. జూన్ 9న సంబరాల సందర్భంగా రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్నచోట ఇంటి పట్టాల పంపిణీ, బీసీ కులవృత్తుల ఆర్థిక సహాయం ప్రారంభించాలని అన్నారు. బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయంపై క్యాబినెట్ సమావేశంలో నివేదికల ప్రకారం మార్గదర్శకాలు అందిస్తామని , దాని ప్రకారం లబ్ధిదారులకు ఎంపికచేసి జూన్ 9న ప్రారంభించాలని అన్నారు. నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు తెలియజేయాలని, మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ పరిధిలో సాధించిన ప్రగతి, కొత్త ఆసుపత్రుల ఏర్పాట్లు, అందిస్తున్న అదనపు సేవలను వివరించాలని, వైద్య, ఆరోగ్య శాఖ దినోత్సవం నాడు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభించాలని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సాధించిన విజయాలు ఘనంగా చాటాలని సీఎస్ అన్నారు. పారిశుద్య కార్మికులకు సన్మానం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికి తాగునీటి సరఫరా గిరిజనోత్సవం , పెరిగిన పచ్చదనం, విద్యాశాఖలో సాధించిన ప్రగతి, పక్కాగా తెలియజేయాలని, ఆధ్యాత్మిక రంగంలో సాధించిన ప్రగతి, అమరుల సంస్కరణ కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ జూన్ 2 నుంచి ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని, షెడ్యూల్ ప్రకారం ప్రతీరోజు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడానికి గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లాస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించి ఇప్పటికే పలు దఫాలుగా సమీక్షా సమావేశాలు నిర్వహించామని అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేసి కార్యక్రమాల నిర్వహణకు అనువైన ప్రదేశాలు గుర్తించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో అన్నిశాఖల ద్వారా సాధించిన ప్రగతి వివరించేలా పకడ్బందీగా దశాబ్ది వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్ రాంబాబు, అటవీశాఖ అధికారి సునీల్, డిఆర్‌వో లోకేష్, ఆర్డీవో స్రవంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఖానాపూర్‌లో బీజేపీ జెండా ఎగరడమే లక్ష్యం

**- మహాజన్ సంపర్క్ అభియాన్ సమావేశాన్ని విజయవంతం చేయండి**
**- ఖానాపూర్ బీజేపీ అసెంబ్లీ నేత రమేష్ రాథోడ్ పిలుపు**

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మహాజన్ సంపర్క్ అభియాన్ సమావేశాలను ఖానాపూర్ అసెంబ్లీలో బీజేపీ శ్రేణులు విజయవంతం చేయాలని బీజేపీ నేత రమేష్ రాథోడ్ పిలుపునిచ్చారు. సోమవారం కడెం హరిత రిసార్ట్‌లో కడెం, ఖానాపూర్, మున్సిపాలిటీ, పెంబి, దస్తురాబాద్ మండలాల మండల జిల్లా పదాదికారుల సమావేశాన్ని బీజేపీ నాయకులు నిర్వహించారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. రమేష్ రాథోడ్ నేతృత్వంలో ఖానాపూర్‌లో బీజేపీ బలోపేతానికి బాటలు పడ్డాయని, రాబోయే రోజుల్లో ఖానాపూర్ గడ్డ, బీజేపీ అడ్డాగా మారబోతుందని, ఖానాపూర్ అసెంబ్లీ బీజేపీ నేతలు స్పష్టం చేశారు. జూన్ 2న కడెం, దస్తురాబాద్ మండలాల సమావేశం కొండుకూర్ ఎస్‌కె ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. రానున్న ఎన్నికలే లక్ష్యంగా అన్ని మండలాల బూత్ కమిటీలను పటిష్టపరిచేందుకు బీజేపీ నాయకులు వ్యూహరచన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, ఖానాపూర్ మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, పెంబి అధ్యక్షులు తులాల సదాశివ్, దస్తురాబాద్ అధ్యక్షులు కొడిమెల లక్ష్మణ్, ఆయా మండలాల ప్రధాన కార్యదర్శులు, మండల ఉపాధ్యక్షులు బీజేపీ సీనియర్ నాయకులు, జిల్లా, మండల పదాధికారులు, మోర్చాల ప్రతినిధులు, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ధాన్యం రైస్ మిల్లర్లకు తరలించాలని రైతుల ధర్నా, రాస్తారోకో

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలంలోని జామ్, చించోలి(బి) గ్రామాల్లో రైతుల వద్ద కొనుగోలు వరిధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలించాలని నిర్మల్ స్వర్ణ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. మూడు గంటల సేపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలుచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా బీజేపీ నేత ఎలేటి మహేశ్వర్‌రెడ్డి ధర్నాలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి ఫోన్‌లో మాట్లాడారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల నాయకులు విలాస్, రామ్‌శంకర్‌రెడ్డి, సాయబ్‌రావు, వీరయ్య, తిరుమల చారి, మధుతో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామార్శించిన శ్రీధర్‌బాబు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*
మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు పరామా ర్శించారు. మండలంలోని లక్కే పూర్ గ్రామంలోని పదాల రాజేశ్వరి, ఊరగోండ రాజయ్య, తాటికొండ లక్ష్మి, తాటికొండ ప్రమీల ఇటీవల మృతిచెందగా అదేవిధంగా మంథని పట్టణంలో మహావాది చంద్రమౌళి, కాయిత లలితమ్మ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామార్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నిర్మల్ వార్త

## కంటి వెలుగు శిభిరాన్ని ప్రారంభించిన సర్పంచ్



*ముధోల్, ప్రభాతవార్త :*
ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ సత్తయ్య గౌడ్ ప్రారంభించారు. గ్రామ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి అద్దాలను సైతం పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం కంటి వెలుగు శిభిరాన్ని ఎంపిడివో సురేష్‌బాబు, ఎంపివో అమీర్‌ఖాన్ సందర్శించారు. పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపివో శిరీష, ఉప సర్పంచ్ సాయినాథ్, వైద్యులు, కంటి వెలుగు సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి సంతోష్, నాయకులు మరకంటి శంకర్, తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజున ఖానాపూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్ పాల్గొని వచ్చే నెల 4వ తేదిన నిర్మల్ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. అలాగే తెలంగాణ దశాబ్ది వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా నవగ్రహ దేవత ప్రతిష్టాపన మహోత్సవం

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండలంలోని గన్నోరా గ్రామంలో సోమవారం గ్రామస్థుల ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో శివపంచాయతన, శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నవగ్రహ దేవతప్రతిష్టాపన మహోత్సవం వేదపండితుల మంత్రోచ్చరణల మద్య కన్నుల పండువగా జరిగింది. మహోత్సవానికి ముఖ్య అతిథిగా ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి బీజేపీ నాయకులు మోహన్‌రావు పటేల్ సైతం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్థుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, స్థానిక సర్పంచ్ లావణ్య కిష్టయ్య, ఎంపిటిసి లక్ష్మినారాయణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రామ్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. సోమవారం జియం కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శ్రీరాంపూర్ ఏరియాలో జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 5న సింగరేణి సంబరాలను ఘనంగా నిర్వహించాలని అన్ని విభాగాల అధిపతులను ఆదేశించారు. అన్ని గనులు, విభాగాలలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ, శ్రీరాంపూర్‌లోని ప్రగతి మైదానంలో నిర్వహించే ఏరియా స్థాయి ఉత్సవాలు, స్వరాష్ట్రంలో సింగరేణి ప్రగతిని తెలిపే ఫోటో ఎగ్జిబిషన్, బ్యానర్లు, అద్భుత ప్రగతి పుస్తకాల పంపిణీ ఇతర కార్యక్రమాల నిర్వహణపై అంశాల వారీగా సమీక్షించారు. 134 సంవత్సరాల చరిత్రలో సింగరేణి సంస్థ ఉన్నదూ సాధించిన వృద్ధి తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం పమోదు చేసిందని, ఉత్పత్తి, టర్నోవర్ లాబాలు అద్భుత ప్రగతిని నమోదు చేసిందని, ఈ విజయాలు ఉద్యోగులకు, ప్రజలకు సింగరేణి సంబరాలలో పలు మాధ్యమాల ద్వారా వవరించాలన్నారు. లఘు వీడియో చిత్రాన్ని ప్రదర్శించాలని, సంస్థ ప్రచురించిన సింగరేణి అద్భుత ప్రగతి పుస్తకాలు ప్రతి ఉద్యోగికి అందజేయాలని ఆదేశించారు. ఉద్యోగులందరికి స్వీట్లు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, డిజియం(పర్సనల్) అరవింద రావు, డిజియం(సివిల్) శివరావు, డజియం(ఏరియా వర్క్‌షాపు) చంద్రశేఖర్ రెడ్డి, క్వాలిటీ మేనేజర్ కె.వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ మురళీ మోహన్, ఫారెస్ట్ ఆఫీసర్ రమాణా రెడ్డి, ఎస్ఈ(వర్క్ షాప్) సతీష్ చక్రవర్తి, సీనియర్ పిఓ.పి.కాంతరావు, సీనియర్ ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం హెచ్ఎంఎస్‌తోనే సాధ్యం

**-కార్మికులను మోసం చేస్తున్న జాతీయ సంఘాలు**

**-హెచ్ఎంఎస్ అధ్యక్షులు రియాజ్**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం హెచ్ఎంఎస్‌తోనే సాధ్యమని గుర్తింపు సంఘం ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన సిద్ధమని హెచ్ఎంఎస్ అధ్యక్షులు రియాజ్ అన్నారు. సోమవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ 11వ వేజ్ బోర్డు విషయంలో కంపెనీకి జాతీయ సంఘాలైన ఏఐటియూసి, సిఐటియు, బిఎంఎస్ అమ్ముడు పోయాయని, వేజ్ బోర్డు అగ్రిమెంట్‌లో కార్మికులకు నష్టం జరిగేలా ఏఐటియుసి, సిఐటియు, బిఎంఎస్‌లు వ్యవహరించాయని తెలిపారు. గతంలో కంటే తక్కువ శాతానికి అగ్రిమెంట్ చేసి గనుల పై చారిత్రాత్మకమైన అగ్రిమెంట్ అంటూ ఎలా చెబుతున్నారని, అంకెల గారడి తప్ప ఏమీ లేదన్నారు. కార్మికులను మోసం చేయడంలో ఏఐటియుసి, సిఐటియు సోటీ పడుతున్నాయని, బినామీ కాంట్రాక్టుల కోసం కార్మికులకు అన్యాయం చేశారని తెలిపారు. అగ్రిమెంట్ విషయంలో సింగరేణి సంస్థకు తొత్తులుగా మారి కార్మికులకు నష్టం చేశారని, గోబెల్స్ ప్రచారం పై చర్చకు సిద్ధమన్నారు. సిఐటియు, టిఆర్ఎస్ పార్టీకి బిటీం లాంటిదని, ఏఐటియుసి కార్మికుల సమస్యలపై కాకుండా వారి ప్రయోజనాల కోసం తాపత్రయ పడుతుందన్నారు. డిప్యూటేషన్, మెడికల్ బోర్డు లాంటి కార్మికుల సమస్యలపై మాట్లాడడానికి ఏఐటియుసి ఎందుకు ముందుకు రావడం లేదన్నారు. ఓట్లు, సీట్లు తప్ప వీరికి కార్మికుల సమస్యలు పట్టవన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, ఎన్నికలకు అన్ని యూనియన్లు భయపడుతున్నాయని, వీటి ప్రభావం, సాధారణ ఎన్నికలపై పడుతుందనే భయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విభాగం అధ్యక్షులు నారాయణ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, సెక్రటరీ అనిల్ రెడ్డి, నాయకులు గోళ్ళ సత్తయ్య, నర్సయ్య, కొమురయ్య, సందీప్, అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తలకు అర్హత పరీక్ష రద్దు చేయాలి

హాజీపూర్, ప్రభాతవార్త



ఆశ కార్యకర్తలకు అర్హత పరీక్షను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సోమవారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని చందనాపూర్ గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా వైద్య శాఖ సుపరిడెంట్ విశ్వేశ్వర్ రెడ్డికి పలు డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని ఇప్పుడు ఆశలకు పరీక్షా పెట్టి అందులో మార్కులు వస్తేనే సర్టిఫికేట్ ఇచ్చి రానివారిని ఉద్యోగంలో నుంచి తొలగిస్తామని ప్రభుత్వం అనడం సరికాదన్నారు. కనీస వేతనం 18000 జీతం పెంచి ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయమాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలను పారితోషికం లేని అదనపు పనులు చేయించవద్దని, ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు. ఆశ కార్యకర్తల అర్హత పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షా రద్దు చేయాని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, ఆశ యూనియన్ అధ్చక్ష కార్యకర్తలు సమ్మక్క, శోభ, ఆశ కార్యకర్తలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మందమర్రి, ప్రభాతవార్త





సోమవారం మందమర్రి మండలం సారంగపల్లి గ్రామంలో సింగరేణి సంస్థ మందమర్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మందమర్రి ఏరియా కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సోషల్ వెల్ఫేర్ యాక్టివిటిలో భాగంగా ఈ రోజు సారంగపల్లి గ్రామంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలికె వ్యాధులు బీ.పీ షుగర్ వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సదవకాశాన్ని గ్రామస్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెకె గ్రూప్ ఏజెంట్ రాందాస్, డాక్టర్ పి.జనార్ధన్, సింగరేణి మెడికల్ క్యాంపు సిబ్బంది, సారంగాపల్లి గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## దళిత రత్న అవార్డు గ్రహీతకు సన్మానం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



దళిత రత్న అవార్డు గ్రహీత తెలంగాణ మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మంచిర్యాల మహిళ పోలీస్ స్టేషన్ సీఐ టి.ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతీ కోసం అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం దళితుల ఐక్యత కోసం మరింత కృషజ చేస్తూ మరెన్నో అవార్డులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూపెల్లి మల్లన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పాటల పోటీలు

మందమర్రి, ప్రభాతవార్త





సోమవారం మందమర్రిలోని ఇల్లందు క్లబ్‌లో మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు జి.యశోద మోహన్ రెడ్డి జూన్ 2వ తేదీన జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 5వ తేదీన సింగరేణి సంబరాలను పురస్కరించుకొని మహిళలకు ఆటల, పాటల పోటీలు బృంద నృత్యముల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు 05.06.2023 తేదీన సింగరేణి సంబరాలు సందర్భంగా బహుమతులు అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సింగరేణి సంబరాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం మైత్రే బందు, లేడిస్ క్లబ్ సభ్యులు, మహిళలు సేవాసభ్యులు, ఫ్యాకల్టీ మేడంలు, సేవా, కమ్యూనికేషన్, గ్రౌండ్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## సాయిలింగి వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తాంసి ప్రైమరీ స్కూల్‌లో హెచ్‌గా పని చేసిన కౌసల్య పోలీసు కానిస్టేబుల్ గోవింద్‌రావు దంపతుల మనవడు అశ్విక్ పవార్ మొదటి జన్మదిన వేడుకలను తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో నిరాడంబరంగా జరిపించారు. వృద్ధులకు బట్టలను పంపిణీ చేసిన అనంతరం అన్నదానం నిర్వహించారు. అశ్విక్ పవార్ తండ్రి కార్తిక్ పవార్ పూణేలో ఇంజనీర్‌గా పని చేస్తున్నారు. ఈకార్యక్రమంలో వారి తల్లిదండ్రులు కార్తీక్ పవార్- శ్వేతాలతో పాటు వారి కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# రేవయ్యను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



ఇటీవల వెలువడిన యూపిఎస్సి ఫలితాలలో సివిల్స్‌లో 410వ ర్యాంకు సాధించిన రేవయ్యను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జడ్పి చైర్మన్ కోవలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం రెబ్బెన మండలం తుండెగ గ్రామానికి చెందిన డోంగ్రే రేవయ్య నివాసంకు జడ్పి చైర్మన్ వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పి చైర్మన్ మాట్లాడుతూ యూపిఎస్సి ఫలితాలలో సవిల్స్‌లో 410 ర్యాంక్ సాధించి ఐఏఎస్‌గా ఆసిఫాబాద్ జిల్లా నుండి ఎంపిక కావడం చాలా సంతోషకరమైన విషయమని ఆమె అన్నారు. బాల్యం నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి రేవయ్య ఐఏఎస్‌గా విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నేటి ఉవత ఆయనను ఆదర్వంగా తసుకొని ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. విజయానికి పేదరికం అడ్డు కాదని నిరూపించారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆనంద్ సౌందర్యం, జడ్పిటిసి వేముర్ల సంతోష్, సర్పంచ్‌లు సోమశేఖర్, పోచమల్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

**సిర్పూర్(టి), ప్రభాతవార్త :**

సిర్పూర్(టి) మండల కేంద్రంలోని సయ్యద్ తాలిబ్ అలీషా బాబా దర్గా ఉత్సవాలు మంగళవారం నుండి బుధవారం రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయి. మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, కాగజ్‌నగర్, మహారాష్ట్ర నుండి బల్లార్షా, చంద్రాపూర్, నాగపూర్ నుండి అధిక భక్తులు వస్తుంటారు. దర్గాను దర్శించుకొని ప్రత్యేకమైన పూజలు చేస్తారు. ఇప్పటికే సిద్ధమైన దర్గాలో ఉన్న ఆవరణంలోనే వ్యాపారులు సముదాయాల కోసం సర్వం సిద్ధం చేస్తున్నారు. తొలి రోజు సంస్కృత సంప్రదాయ కార్యక్రమాలు ఉంటాయి. అధిక సంఖ్యలో వివిధ



జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పాల్గొంటారు.

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

## -జిల్లా అదనపే కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్

**మంచిర్యాల ప్రతినిధి,ప్రభాతవార్త**



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బుద్దే తిరుపతి తమకు వారసత్వంగా వచ్చిన భూమిని సాగు చేసుకుంటున్నామని, ఇట్టి భూమి రెవెన్యూ రికార్డులను తమ పేరిట నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఊరు రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన మేసినేని లక్ష్మి, పూజారి తిరుపతి, మేసినేని మల్లు భాయి, మేసినేని రమాదేవిలు తమ పేర్లపై అసైన్డ్ అయిన భూములను రెవెన్యూ రికార్డులలో తమ పేరిట నమోదు చేసి భూమి మోకా చూపించి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామానికి చెందిన వేముల తిరుపతి గౌడ్ తన తండ్రి కొనుగోలు చేసిన భూమి ధరణిలో విక్రయదారు పేరిట ఉందని, తన తండ్రి మరణించినందున ఇట్టి భూమిన తన తల్లి పేరిట మార్చి ధరణిలో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం ఐబి తొండూర్ గ్రామానికి చెందిన తోట కార్తీక్ తాను దివ్యాంగుడినని, ప్రభుత్వం అందించే పెన్షన్ పై ఆధారపడి జీవిస్తున్నానని, తనకు వారసత్వంగా సంక్రమించిన గూన పెంకల ఇల్లు ఇటీవల కురిసిన అకాల వర్షానికి కూలిపోయి నిలువ నీడ లేక దయనీయ పరిస్థితిలో ఉన్నాని, పేదవారికి ప్రభ్వుం అందించే రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఆయా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివోఏలను అక్రమ అరెస్టులు చేయడం దారుణం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**



బెల్లంపల్లి నియోజకవర్గంలోని దాదాపుగా 43 రోజుల నుండి వివోఏలు చేస్తున్న న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించకుండా చర్యలు జరుపుతాం అని చెప్పి ప్రభుత్వం కాలయాపన చేస్తుంది అని వివోఏలు చేపట్టిన మహాధర్నా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు హైదరాబాద్ వెళ్తున్న వివోఏలను ఉదయం 4గంటల సమయంలో వారిని అక్రమంగా అరెస్ట్ చేసి తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్‌కు తరలించడం చాలా దారుణం అని వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం నెరవేర్చాలని వారికి కాంగ్రెస్ పార్టీ తరుపున పూర్తి మద్దతు తెలుపుతూ మీరు చేసే ఏ కార్యక్రమంలోనైనా మా మద్దతు కొనసాగిస్తాం అని వారిని విడుదల చేసిన తర్వాత వారికి భోజనాలు ఏర్పాటు చేసిన బెల్లంపల్లి నియోజకదర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల రాజేష్, అచ్చన్న, సాయి కిరణన, యాదవ్, కూసునపల్లి మనోహర్, నాతరీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలి

## మండల వ్యవసాయాధికారి జి. రామకృష్ణ

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

అర్హులైన రైతులు రైతు బంధు సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి. రామకృష్ణ తెలిపారు. వానాకాలం సీజన్ 2023 కోసం రైతు బంధు పెట్టుబడి సాయం కోసం కొత్తగా పట్టా పాస్‌పుస్తకాలు పొందిన రైతులు సంబంధిత మండల విస్తరణ దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తుతో పాటు పట్టా పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం జిరాక్స్ కాపీలు జత చేసి ఇవ్వాలని అన్నారు. దరఖాస్తు



వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వారికి రైతుబంధు వచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ల నిరసన


**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశంలో కౌన్సిలర్లు నేలపై కూర్చుని నిరసన తెలిపారు. తమ వార్డులలో మిషన్ భగీరథ నీటి పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదని, అభివృద్ధి పనులు సైతం కొనసాగడం లేదని తెలిపారు. మిషన్ భగీరథ నీరు వార్డులు సక్రమంగా రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే మిషన్ భగీరథ పనులు పూర్తి చేయడంతో పాటు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

# తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య

**చింతలమానేపల్లి , ప్రభాతవార్త :**



మండలంలోని రవీంద్రనగర్-1 గ్రామానికి చెందిన కరణ్ బిస్వాస్ (17) అనే యువకుడు సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కరణ్ బిస్వాస్ గత కొన్ని రోజుల నుండి ఖాళీగా తిరుగుతుండగా తండ్రి గౌరు బిస్వాస్ చక్కగా చదువుకోవాలని, ఖాళీగా తిరగవద్దని కొడుకును మందలించాడు. దీంతో విరక్తి చెందిన కరణ్ బిస్వాస్ సమీపంలో గల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సంఘటన స్థలాన్ని ఎస్సై పరిశీలించారు. మృతిడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అయ్యప్ప ఆలయంలో అన్నదానం

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 31న అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటి సభ్యులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకుడు నాగేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నాం 1 గంటలకు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని అయ్యప్ప సేవా సమితి సభ్యులు కోరారు.

# బిట్టుపల్లిలో విద్యుత్‌షాక్‌తో ఆవు, ఎద్దు మృతి

**మంథని రూరల్ - ప్రభాతవార్త**

మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున విదు య్త్ షాక్‌తో ఎద్దు, ఆవు మృతిచెందాయి. గ్రామానికి చెందిన జన్నె కిష్టయ్య, జెన్న నారాయణకుచెందిన ఎద్దు, ఆవు సోమవారం మేతకు వెళ్లి గ్రామశివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మకు తగలటంతో అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ దాదాపు రూ.1.60లక్షల వరకు ఉంటాయని భాదితులు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని వారు కోరారు

# అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం

**- డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్**

జైనథ్, ప్రభాతవార్త:



అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్ అన్నారు. సోమవారం మండలంలోని సాంగ్వి(కె) గ్రామంలో గడపగడపకు మన కాంగ్రెస్ అనే నినాదంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ శ్రేణులు ప్రతిగడప ప్రతి ఇంటికీ గ్రామంలోని యువతీ, యువకులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసేటప్పుడు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండు లక్షల రైతుల రుణాల మాఫీ చేస్తామని, ప్రతి పేద వాడికి అపన్న హస్తం అందించేందుకు కార్పొరేట్ స్థాయి వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వాఆర రూ. 5లక్షల రూపాయలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఖడే సంతోష్, జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ అంబకంటి అశోక్ పాల్గొన్నారు.

# వైద్య సౌకర్యాల కల్పనలో ఉట్నూర్ ఆస్పత్రి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్

**-ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్**

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ వైద్య సౌకర్యాల కల్పనలో భాగంగా ఉట్నూర్ ఆస్పత్రి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడంతో దేశంలోనే ఉట్నూర్ ఆస్పత్రి మొదటి స్థానంలో నిలవడం హర్షదగ్గ విషయమని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ముస్కాన్ టీమ్ ఉట్నూర్ ఆస్పత్రిలో ఉన్న శస్త్ర చికిత్సలు అత్యవసర చికిత్స కానీ ఆస్పత్రి పరిసర ప్రాంత పరిశుభ్రత పరిశీలించి తనిఖీ చేసి ఆస్పత్రి సూపరింటెండెంట్‌ని అభినందించారు. మంచి సేవలు అందించి ఆస్పత్రికు ఉత్తమ సేవ పురిష్కారం రావడానికి కృషి చేసిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జాదవ్ ఉపేందర్‌ని అభినందించి ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్ ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్; లంబాడా జేఏసీ నాయకులు



నారాయణ, నార్నూర్ ప్యాక్స్ చైర్మన్ సురేష్‌రెడ్డి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**-ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు**

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఏపీఓ కనక భీమ్‌రావు అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. ఆదిలాబాద్ మండలంలోని చిచుధరి ఖానాపూర్‌కు చెందిన కుమ్రం మోతిరాం స్వయం ఉపాధి కోసం బోలెరో వాహనం మంజూరు చేయాలని, ఉట్నూర్ మండలం శ్యాంనాయక్ తాండకు చెందిన ఆడే సంతోష్ కాంట్రాక్ట్ ఉద్యోగం ఇప్పించాలని, గాదిగూడ మండలం రాంపూర్ గ్రామస్తులు నీటి వసతులు కల్పించాలని, పెంచి మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన విజయ్ కుమార్ భూమి పట్టా మంజూరు చేయాలని దరఖాస్తులు సమర్పించారు. ఈప్రజావాణిలో ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఏఓ రాంబాయి, జేడీఎం నాగభూషణ్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులకు సన్మానం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఈనెల 28న జరిగిన అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందిన అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, ఉపాధ్యక్షులు పవార్ శివాజీ, ప్రధాన కార్యదర్శి వాగ్మారే కాంరాజ్, కోశాధికారి కాంబ్లే సునీల్, సంయుక్త కార్యదర్శి వాఘ్మారే సూర్యకాంత్‌లను గ్రామ పటేల్ డోంగ్రే మారుతి ఆధ్వర్యంలో శాలువాతో సోమవారం సత్కరించారు. అనంతరం మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పోటేశోభాయి, సాయినాథ్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అంజాద్, ఎంపీటీసీలు స్వర్ణలత, ముత్నూర్ ఉప సర్పంచ్ కేంద్రే బాలాజీ, మాజీ ఎంపీటీసీ కనక హనుమంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వసంత్‌రావు, గ్రామస్తులు దేవుపూజే మారుతి బాబు ముండే, దళిత సంఘం నాయకులు దిలీప్ మోరే, భవాలే సత్యనంద్, సోన్ కాంబ్లే, దత్త ఆచార్య పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఖానాపూర్ నియోజక వర్గం ఉట్నూర్ మండలంలో రాంజీగోడ్‌నగర్‌లోని కుడిమోతా మధు కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఈ విషయమై ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్



రాథోడ్ రాంజీ గోడ్ నగర్ వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. వారి వెంట ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు సుమన్ రాథోడ్, బానోత్ రామారావు, రాందాస్ నాయక్, లింగారెడ్డి, భుజంగ్ రావు, టీచర్ ఉన్నారు.

# ఈ నెల 31న పౌరహక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో ఈ నెల 31న పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కె.వరంధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అంటరానితనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నివారణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్, దళిత సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# ఆదిలాబాద్‌లో ఎంఐఎం విషాన్ని చిమ్ముతుంది

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



శాంతియుతంగా ఉన్న ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే జోగురామన్న ఎంఐఎం నాయకుడు అసదుద్దీన్ సాయంతో ఆదిలాబాద్ ప్రజల్లో కల్మషాలను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జోగురామన్న తన గ్రాఫ్ పడిపోవడం చూసి భయపడి ఎంఐఎం నాయకులతో కలిసి కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఆదిలాబాద్‌లో జరిపిన సమావేశంలో హిందు దేవాలయాలకు నిధులివ్వడం పై చేసిన కామెంట్లను హాస్యాస్పదమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఆధినాథ్, దినేష్ మాటోలియా, రాజేష్, నగేష్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో జన జాగృతి సురక్షా మంచ్ ర్యాలీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




ఆదిలాబాద్ పట్టణంలో జన జాగృతి సురక్ష మంచ్ చేపట్టిన ర్యాలీలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ పాల్గొన్నారు. న్యాయబద్ధమైన వారి డిమాండ్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందన్నారు. మతం మారి కూడా ఆదివాసీలకు ఎస్టీలకు కేటాయించిన పథకాలను రిజర్వేషన్లను పొందుతున్న వారి వలన అర్హులైన వారికి అన్యాయం జరుగుతుందన్నారు. ఇలాంటి వారిని ఆదివాసీల జాబితా నుంచి లిస్టు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈధర్నాలో జిల్లా నాయకులు ఆధినాథ్, ముకుంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డీసీసీబీ చైర్మన్

జైనథ్, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పంట పండించిన రైతును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ రాజు, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, జైనథ్ మార్కెట్ చైర్మన్ సునీల్, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌యాదవ్, డీసీసీబీ డైరెక్టర్లు బాలూరి గోవర్ధన్, పురుషోత్తం, మార్కెట్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో రైతులను దోచుకున్న మిల్లర్లను వదిలి పెట్టం

- జిల్లాలో రూ.23కోట్ల మేర దోపిడీ
- 50 రోజులుగా వరి కొనుగోలు చేయని ప్రభుత్వం
- నేటి కిసాన్ మహాధర్నాకు తరలి రావాలి
- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్టా రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 50 రోజులుగా కొనుగోలు సెంటర్లలో ధాన్యం నిల్వలు ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయకుండా, రైతులను ఇబ్బందులకు గురి చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థతను భరించలేక రూ.16వందలకే క్వింటాల్ చొప్పున దళారులకు రైతులు అమ్ముకునే దౌర్భాగ్య స్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను కనీసం అధికారులకు చెప్పడానికి ప్రయత్నించినా ఫలితం లేదని, ఫోన్ ఎత్తి మాట్లాడటం మానేశారని ఆగ్రహించారు. తాలు పేరుతో బస్తాకు నాలుగు కిలోల మేర ధాన్యం కోత విధించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కోతల పేరుతో ఇప్పటి వరకు జిల్లాలో రూ.23కోట్ల మేర మిల్లర్లు దోచుకున్నారని తెలిపారు. తాలు పేరుతో దోచుకున్న మిల్లర్లను వదిలి పెట్టబోమని హెచ్చరించారు. మరోవైపు ధాన్యం తరలించే లారీలను కూడా సమకూర్చలేక ముఖ్యమంత్రి కెసిఆర్ చేతులెత్తేశాడని ఎద్దేవ చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం కింద ఇస్తానని ప్రకటించిన రూ.280 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

## రైతులకు ఎఫ్‌సిఐ శుభవార్త...

ఈ సీజన్‌లో 6లక్షల 80వేల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కొనుగోలు చేస్తామని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించినట్లు గుజ్జుల తెలిపారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయం మేరకు రైతులకు వరమేనన్న ఆయన, సీజన్‌కు ముందే నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా మంగళవారం పెద్దపల్లి కలెక్టరేట్ ముందు చేపట్టనున్న కిసాన్ మహాధర్నా ఆందోళనకు రైతులు, ప్రజలు, యువత, అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు మీసా అర్జున్ రావు, రాష్ట్ర నాయకులు కౌశిక హరి, సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్, పిన్నింటి రాజు, పర్స సమ్మయ్య, పెండ్యాల రమేష్, ఆది కేశవ రావు, పుట్ట రవి, పెండ్యాల కుమార్, ఎండి.ఫహీం, సంపత్ రెడ్డి, గోగూరి రవీందర్ రెడ్డి, రామన్న తదితరులున్నారు.

# పెరుక కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రంలో బుక్ కీపర్‌గా పని చేస్తున్న పెరుక కృష్ణ వారం క్రితం వడదెబ్బతో చనిపోయాడని, ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. సోమవారం పెరుక కృష్ణ కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు. ముందుగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ దెబ్బ వల్ల ఐకెపి సెంటర్లలో పని చేస్తున్న పెరుక కృష్ణ మరించడం బాధాకరమని, కుటుంబానికి ఉన్న పెద్ద దిక్కు కొల్పోవడంతో భార్య పిల్లలు దిక్కుతోచని స్థితి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు, ప్రజా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వారి కుటుంబానికి 25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, పిల్లలకు మెరుగైన విద్య అందించాలని, దళిత బంధు ఇప్పించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.కొమురయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కెవిపిఎస్ మాజీ జిల్లా నాయకులు మంథని లింగయ్య తదితరులున్నారు.

## విద్యుదాఘాతానికి గురై రెండు ఎద్దులు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.





ఒకే విద్యుత్ ప్రమాదంలో రెండు ఎద్దులు మృతి చెందిన సంఘటన ముత్తారం మండలంలోని జిల్లల్లపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి జిల్లల్లపల్లి గ్రామానికి చెందిన జన్నె నారాయణ, జన్నె కిష్టయ్యలకు చెందిన ఎద్దులు మేత కోసం గోపాల్‌పూర్ సబ్ స్టేషన్ పరిధి బిట్టుపల్లి ఫీడర్ వద్ద గల పొలాల్లోకి వెళ్లగా, మేత మేసుకుంటూ వెళ్లిన ఎద్దులు గట్టున ఉన్న ట్రాన్స్ ఫార్మర్లకు వైర్ల తగిలాయి. దీంతో ఒక్కసారిగా కరెంట్ షాక్‌కు గురైన ఆ రెండు ఎద్దులు అక్కడిక్కడే మృతి చెందాయి. ఒక్కొ ఎద్దు విలువ సుమారు 90వేల రూపాయలుంటుందని ఆ రైతులు లబోదిబోమంటూ తెలిపారు. ప్రభుత్వపరంగా సహాయం అందించాలని వారు కోరారు.

## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజున ఖానాపూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్ పాల్గొని వచ్చే నెల 4వ తేదిన నిర్మల్ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు.

## ఈ నెల 31న పౌరహక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో ఈ నెల 31న పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కె.వరంధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అంటరానితనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నివారణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్, దళిత సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఓటరు నమోదుపై బిఎల్‌వోలతో తహసీల్దార్ సమావేశం

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ టి.మాధవి బిఎల్‌వోలతో, సూపర్‌వైజర్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 25 నుండి జూన్ 23 వరకు బిఎల్‌వోలు 'హౌజ్ టు హౌజ్' సర్వే నిర్వహించి ఓటరు నమోదు, సవరణలను చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ వరలక్ష్మి, బిఎల్‌వోలు, సూపర్‌వైజర్‌లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



మంథని మండల సీనియర్‌కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ పెంద్రు సురేశ్‌రెడ్డి ఇటీవల అస్వస్థతకు గురికాగా చికిత్సపొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా సురేశ్‌రెడ్డి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, కాంగ్రెస్ నాయకులు భండారి ప్రసాద్, అయిలు ప్రసాద్, పోలు శివ, వేల్పుల పోచం, పెంద్రు రమేశ్‌రెడ్డితో పాటు సురేశ్‌రెడ్డి సతీమణి కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి ఉన్నారు.

## బిట్టుపల్లిలో విద్యుత్‌షాక్‌తో ఆవు, ఎద్దు మృతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున విదు్యత్ షాక్‌తో ఎద్దు, ఆవు మృతిచెందాయి. గ్రామానికి చెందిన జన్నె కిష్టయ్య, జెన్న నారాయణకుచెందిన ఎద్దు, ఆవు సోమవారం మేతకు వెళ్లి గ్రామశివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మకు తగలటంతో అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ దాదాపు రూ.1.60లక్షల వరకు ఉంటాయని భాదితులు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని వారు కోరారు

## ఆలయ నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ భూమి పూజ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో శ్రీ రామాలయ, ఆంజనేయ స్వామి, అయ్యప్ప దేవాలయ నిర్మాణ భూమి పూజా కార్యక్రమం సోమవారం జరిగింది. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, తిత్తుల శ్రీను, నాంసాని సమ్మయ్య, గట్టు రమేష్, చక్రపాణి, నిమ్మతి రమేష్, సట్ల సది తదితరులున్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతకు సన్మానం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

దళిత రత్న అవార్డు గ్రహీత తెలంగాణ మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మంచి ర్యాల మహిళ పోలీస్ స్టేషన్ సీఐ టి.ప్రవీణ్ కుమార్. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జాతీ కోసం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం దళితుల ఐక్యత కోసం మరింత కృషజ చేస్తూ మరెన్నో అవార్డులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూపెల్లి మల్లన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్ట మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ సంఘం అభివృద్ధి పథంలో నడుపుతాం

**- ఎమ్మెల్యే జోగురామన్న**
**- సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

బహుజనులకు అండగా నిలుస్తూ వారి అభ్యున్నతికి పాటు పడుతున్నామని, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి అకాంక్షలను నిజం చేసేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని జూబ్లిహిల్స్ కాలనీలో మాదిగ సంక్షేమ సంఘు స్థలంలో భూమి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.





ముందుగా సంఘం నేతలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. డప్పుచప్పుల, డీజే గీతాల నడుమ భారీ ర్యాలీ నిర్వహించి స్వాగతించారు. వివిధ గ్రామాల నుంచి డప్పు కళాకారులు తరలిరాగా భారీ ఎత్తున సభ నిర్వహించారు. స్థలంలో ఏర్పాటు చేసిన మైసమ్మ తల్లి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధంగా నేతలతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా డప్పు కళాకారులతో కలిసి ఎమ్మెల్యే సరదగా డప్పు వాయించి అక్కడున్న వారిని ఉత్సహపరిచారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ తాను మాట ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ నిలబెట్టుకుంటానని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఇచ్చిన మాట తప్పేది లేదన్నారు. మాదిగ సంక్షేమ సంఘానికి స్థల కేటాయింపు పూర్తయిందన్న ఆయన ఇక్కడ అవసరమైన భవనాలు నిర్మించేందుకు త్వరలోనే రూ. 2కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అక్టోబర్ వరకు ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున అంతకు ముందే నిధులు మంజూ రయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ, మున్సిపల్ చైర్మన్లు అడ్డి భోజారెడ్డి జోగుప్రేమేందర్, సంఘం నాయకులు అలాల్ అజయ్, మనోజ్, చందాల రాజన్న, ఎంపీటీసీ గంగాధర్, దయాకర్, నవీన్, నక్క రాందాస్, గణేష్, మల్లేష్, శివకుమార్, ప్రభాకర్, అశోక్ పాల్గొన్నారు.

# మణిపూర్‌లో ఆదివాసీ గిరిజనులపై మతోన్మాద దాడులను ఖండించండి

**-టీఏజీఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి పూసం సచిన్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మణిపూర్‌లో ఆదివాసీ కుకీ, నాగ గిరిజన తెగలపై జరుగుతున్న దాడులను తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్ ) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ అన్నారు. గిరిజ నులపై దాడులు అపడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని, దాడులకు పాల్పడుతున్న మతో న్మాదులను కఠినంగా శిక్షించాలని డిమా ండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రం గత రెండు మాసాలుగా కుకీ, నాగ ఆదివాసీ గిరిజన తెగలపై మతోన్మాద శక్తుల దాడులతో అట్టుడుకుతోందన్నారు. కేంద్రంలో మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ గిరి జనులపై దాడులను అరికట్టడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కుకీ, నాగ ఆదివాసీ గిరిజన తెగలపై మతోన్మాద శక్తుల దాడులను అరి కట్టేందుకే తక్షణం చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలనలి కోరారు.

# దశాబ్ది వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా 9సం॥లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉన్నతా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు, జిల్లా శాఖల అధికారులతో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 9గం॥లకు అన్ని జిల్లా కలెక్టరేట్ల ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించాలని, అనంతరం అమరవీరుల స్థూపాల వద్ద ఘనంగా నివాళులు అర్పించాలని తెలిపారు. జూన్2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలలో అన్ని రంగాలలో సాధించిన ప్రగతి చాటేలా ఘనంగా నిర్వహించాలని, రైతు దినోత్సవం నాడు జిల్లాల్లో ఉన్న రైతు వేదికలో వేడుకలు జరగాలని, ప్రతి గ్రామం నుంచి రైతులను డప్పులతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలను తీసుకొని రావాలని అక్కడ ప్రభుత్వం ప్రతి రైతకు కల్పించిన సౌకర్యాలు, అందించిన సహాయంపై వివరించాలని, భోజన ఏర్పాటు ఉండాలని అన్నారు. జూన్9న సంక్షేమ సంబు రాలలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గా పరిధిలో 2వ విడుత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ బి.సి కులవృత్తుల ఆర్థిక సహాయంపై క్యాబినేట్ సబ్ కమిటి నివేదిక ప్రకారం మార్గదర్శకాలు అంది స్తామని, ఆ ప్రకారం లబ్దిదారులను ఎంపిక చేసి జూన్ 9న ప్రారంభించాలని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు తెలియజేయాలని, మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ పరిధలో సాధించిన ప్రగతి, క్రొత్త ఆసుపత్రుల ఏర్పాటు, అందిస్తున్న అదనపు సేవలను వివరించాలని, వైద్య, ఆరోగ్య శాఖ దినోత్సవం నాడు కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో 21 రోజులు పాటు జరుగనున్న దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేయాలని తెలిపారు. సమాచార పౌరసరఫరా సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాల అంశాలను ప్రజలందరికి తెలిసే విధంగా గొప్పగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కొరకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేసే దిశగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని రైతు వేదికలను అందంగా అలంకరించడం, వ్యవసాయ శాఖలో సాధించిన విజాయలను వివరించేందుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. సురక్షా దినోత్సవంలో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ సాధించిన విజయాలను తెలియజేస్తూ కార్య క్రామలు నిర్వహించడంతో పాటు పెట్రోలింగ్ వాహనాలతో ర్యాలీ నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలదేవి, జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :




కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి గ్రామపంచాయతీ జీడిచేను గ్రామంలో సోమవారం సిర్పూర్ పేర్ మిల్లు మరియు పర్యావరణ పరిరక్షణ కేంద్ర సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రజలు తడి,పొడి చెత్తను వేరు వేరుగా జమ చేసి ఇంటి ముందు వచ్చే చెత్త బండిలో చేయాలని గ్రామ సర్పంచ్ ఉమా నాందేవ్, ఎంపిటిసి పిర్సింగుల తిరుపతి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ సిర్పూర్ పేర్ మిల్లు మరియు పర్యావరణ పరిరక్షణ కేంద్ర సంస్థ వారితో కలిసి ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కల్పించారు. పర్యావరణ పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరు సహకరించాలని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, నీటిని ఆదా చేయాలని అన్నారు. అదే విధంగా ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వాజీద్, మిల్లు ప్రతినిధులు తుమ్మ రమేష్, పర్యావరణ పరిరక్షణ కేంద్ర సంస్థ ప్రతినిధులు వినల్, సుశీల, వార్డు మెంబర్, ఆశా వర్కర్లు, పారిశుద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అందరి సమన్వయంతో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**- రాష్ట మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా జిల్లాలో అంగరంగ వైభవంగా దశాబ్ధి ఉత్సవాలను జరపాలని అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో దశాబ్ధి ఉత్సవాల నిర్వహణపై మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టర్ రాంబాబు, డిఎఫ్‌వో సునీల్, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, రేఖాశ్యామ్ నాయక్, భైంసా ఏఎస్పీ, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, గ్రంథాలయ చైర్మెన్ రాజేంధర్, జాబీర్ తదితర ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతఊ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తిచేసుకుని పదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన దశాబ్ధి ఉత్సవాలను పండుగ వాతా వరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించేం దుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో విజయ వంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వం సాధించిన విజయాలు, ప్రజాసంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలందరికీ తెలిసేవిధంగా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. జూన్ 2 నుంచి 22వ తేది వరకు 21 రోజులపాటు నిర్వహించే వుడుకలు ప్రతీశాఖ నాడు నేడు రాష్ట్రం ఏర్పడక ముందు ఏర్పడిన తర్వాత ఎలా అభివృద్ధిలోకి జిల్లా ముందుకు సాగు తుంతో కళ్లకు కట్టినట్లుగా ప్రజలకు తెలిసేలా ప్లెక్సీలు తయారు చేయా లన్నారు. ఈ సందర్భంగా జూన్ 2వ తేది నుంచి 22వ తేది వరకు నిర్వహించే కార్యక్రమాలను ప్రతీ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతీశాఖ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపి డివోలు, తదితరులు పాల్గొన్నారు.



